

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 01-04-2025 | సంపుటి - 22 | సంచిక - 337 రూ : 4 | పేజీలు: 8


## మహిళా కిసాన్ బ్యాగులొస్తున్నాయ్!

- రైతులు, కూలీల కోసం ప్రత్యేకంగా జనపనారతో తయారీ
- మామునూరు కేవీకే వినూత్న ఆవిష్కరణ

2లో



## మీడియా ముందుకు వ్యోమగాములు..

### ఇప్పుడు బాగానే ఉంది: సునీతా విలియమ్స్



భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లు దాదాపు 9 నెలల అనంతరం మార్చి 19న వారు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS) నుంచి స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సుల్‌లో భూమిపై అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. వీరితో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు సైతం వాహకనౌకలో వచ్చారు. దీంతో వీరందరినీ నాసా సిబ్బంది. హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించారు. 12 రోజుల అనంతరం తొలిసారి వారు బాహ్య ప్రపంచం ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా నాసా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సునీతా, బుచ్ విల్మోర్, నిక్ హేగ్ మాట్లాడారు. తనకు ఇప్పుడు బాగానే ఉందని సునీతా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు

తరువాయి 2లో

## కశ్మీర్‌కు తొలి వందేభారత్ రైలు

- 19న ప్రారంభించనున్న మోదీ
- 38 సొరంగాలు.. 927 వంతెనలు దాటుతూ ప్రయాణం

2లో



## మూడు నెలలు మండుటెండలే

- కొన్ని రాష్ట్రాల్లో ఎక్కువరోజులు వడగాలులు
- వాటిలో తెలంగాణ కూడా: ఐఎండీ



దిల్లీ: ప్రస్తుత వేసవిలో ఏప్రిల్‌జూన్ మధ్య ఎండలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేస్తోంది. మధ్య, తూర్పు ప్రాంతాల్లో, వాయవ్య రాష్ట్రాల్లో ఎక్కువరోజులు వడగాలులు వీస్తాయని హెచ్చరిస్తోంది. ఎక్కువ ప్రాంతాల్లో గరిష్ఠ

తరువాయి 2లో



## దాడిచేస్తే అమెరికాను తీవ్రంగా దెబ్బతీస్తాం

- ఇరాన్ సుప్రీంనేత ఖమేనీ హెచ్చరిక
- క్షిపణుల్ని సిద్ధంచేస్తున్న టెహ్రాన్

దుబాయ్: ఇరాన్, అమెరికా మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. టెహ్రాన్ తన అణుకార్యక్రమంపై ఓ ఒప్పందం కుదుర్చుకోవాలని.. అందుకు చర్చలు జరపాలని ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల లేఖ రాసిన సంగతి తెలిసిందే. అయితే నేరుగా అగ్రరాజ్యంతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా లేమని ఇరాన్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల నేతల మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. అణు కార్యక్రమంపై చర్చలకు ఇరాన్ అంగీకరించకపోతే ఆ దేశంపై బాంబుల వర్షం కురిపిస్తామని హెచ్చరించారు. దీనిపై ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ సోమవారం స్పందిం

తరువాయి 2లో

## భద్రాద్రి రాముని... చూతము రారండి

- శ్రీరామక్షేత్రం.. ఆధ్యాత్మిక వైభవం
- ఆలయ దర్శన విశేషాలివే..

భద్రాచలం : పవిత్ర గోదావరి ఒడ్డున.. భద్రకొండపై కొలువైన శ్రీరాముడి క్షేత్రం.. భద్రాచలం. శ్రీరామక్షేత్రాలు ఎన్ని ఉన్నప్పటికీ దక్షిణ అయోధ్యగా పేరుగాంచిందీ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం. శ్రీరామనవమి నాడు ఊరూవాడా కల్యాణాలు నిర్వహించినా.. ఇక్కడ నిర్వహించే కల్యాణం ప్రత్యేకతే వేరు. 16వ శతాబ్దంలో పోకల దమ్మక్క అనే భక్తురాలు ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రాంతంలో తాటాకుల పందిరి వేసి స్వామి పేరిట తాటిపండ్లను నివేదించి.. పూజలు చేసిందట. భక్త రామదాసుగా ప్రసిద్ధుడైన కంచర్ల గోపన్న 1674లో ఇక్కడే ఆలయాన్ని

తరువాయి 2లో



## వాట్సప్‌లో ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు

అమరావతి: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 1215 మధ్య విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఏప్రిల్ 6 నాటికి మూల్యాంకనం పూర్తవుతుంది. ఆ తర్వాత కంప్యూటరీకరణ వర్క్ ఉంటుంది. దీనికి ఐదారు రోజులు సమయం పడుతుంది. ఈసారి వాట్సప్‌లోనే ఫలితాలు విడుదల

తరువాయి 2లో





## పత్తి కొనుగోళ్లలో గోల్‌మాల్!

* సాగుదారులు 22 లక్షలు.. విక్రయించినవారు 8.85 లక్షలే
* అయినా సీసీఐకి చేరిన 82 శాతం పంట
* అనర్హులకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ పత్రాలు
* విజిలెన్స్ విచారణకు వ్యవసాయశాఖ ఆదేశాలు

హైదరాబాద్: రాష్ట్రంలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కేంద్రాల్లో జరిగిన పత్తి అమ్మకాల్లో భారీఎత్తున అక్రమాలు జరిగాయనే ఫిర్యాదులపై విజిలెన్స్ విభాగంతో సమగ్ర విచారణ జరిపించాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. కొనుగోళ్లలో అవకతవకలు, సాగుదారులు

తరువాయి 2లో

## ఇద్దరికి చెరో మిలియన్ డాలర్లు

- విస్కాన్సిన్ సుప్రీంకోర్టు ఓటర్లకు ఇచ్చిన మస్క్
- ఎన్నికల్లో గెలుపు కోసం తీవ్ర ప్రయత్నం

2లో



# కశ్మీర్‌కు తొలి వందేభారత్ రైలు

(మొదటిపేజీ తరువాయి)

జమ్మూ: కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వందేభారత్ రైలు సేవలు కశ్మీర్‌లోయలో తొలిసారి అందుబాటులోకి రానున్నాయి. ఈనెల 19న ఈ రైలు కట్రా నుంచి కశ్మీర్‌కు పరుగులు తీయనుంది. ఉధంపుర్ శ్రీనగర్‌బారాముల్లా మధ్య 272 కి.మీ. మేర ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన రైల్వే అనుసంధాన ప్రాజెక్టు పూర్తయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభించనున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనను ఆయన సందర్శించి, ప్రారంభిస్తారని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ సోమవారం వెల్లడించారు. జమ్మూ రైల్వేస్టేషన్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నందున జమ్మూకట్రా శ్రీనగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ తొలుత కట్రా నుంచి ప్రారంభం కానుంది. కశ్మీర్‌ను రైళ్లతో అనుసంధానించే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు 1997లోనే ప్రారంభమయింది. ఈ ప్రాజెక్టులో 38 సొరంగాలు ఉన్నాయి. వీటి మొత్తం పొడవు 119 కి.మీ. కాగా 12.75 కి.మీ. ఉండే టీ49.. దేశంలోనే అత్యంత పొడవైన రవాణా సొరంగం. ఈ ప్రాజెక్టులో 927 వంతెనలు ఉన్నాయి. వీటిలో చినాబ్ నదిపై నిర్మించిన వంతెన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైంది. ఈ మార్గంలో వంతెనలన్నింటి పొడవు కలిపి 13 కి.మీ.

# మీడియా ముందుకు వ్యోమగాములు..

(మొదటిపేజీ తరువాయి)

సమాధానమిస్తూ.. అవకాశం వస్తే మళ్లీ స్టార్ లైనర్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్తామని, అది చాలా సామర్థ్యం గల వాహకనౌక అని సునీతా అన్నారు. అయితే అందులో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నాయని వాటిని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మరో వ్యోమగామి విల్మోర్ మాట్లాడుతూ.. బోయింగ్, నాసా కట్టుబడి ఉన్నందున స్టార్‌లైనర్‌లో ఏర్పడ్డ సమస్యలను పరిష్కస్తామని పేర్కొన్నారు. తమ మిషన్ విజయవంతం కావడానికి సహాయం చేసిన నాసా బృందాలకు సునీతా ధన్యవాదాలు తెలిపారు. గతంలో తీసుకున్న శిక్షణ మమ్మల్ని ఐఎస్ఎస్‌కు తీసుకువెళ్లేలా సిద్ధం చేసిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మిషన్ కంట్రోల్ బృందాలు తాము తిరిగి భూమిపైకి రావడంలో, పునరావాసం, కొత్త సవాళ్లకు సిద్ధకావడానికి ఎంతో సహాయం చేశాయన్నారు. తాను భూమిపైకి వచ్చాక ఇప్పటికే మూడు మైళ్లు పరుగెత్తానని తెలిపారు. తాను మళ్లీ సాధరణంగా స్థితికి రావడానికి సహాయం చేసిన శిక్షకులకు సునీతా ధన్యవాదాలు తెలిపారు. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో తమ టాస్కుల్లో భాగంగా ఎన్నో సైన్స్ ప్రయోగాలు చేపట్టామని, శిక్షణ పొందామని పేర్కొన్నారు. ఇక ఐఎస్ఎస్‌లో ఉన్నప్పుడు తన ఆరోగ్యం గురించి చాలా మంది ఆందోళనకు గురైన విషయం తనకు తెలునన్నారు. అయితే తాము ఒక పెద్ద టీమ్ ప్రయత్నంలో భాగమై ఉన్నట్లు తెలిపారు. అంతరిక్షం నుంచి భూమిపైకి వచ్చాక శరీరంలో కొన్ని మార్పులు ఉంటాయని, అందుకు తగ్గట్లు కొన్ని సర్దుబాట్లు అవసరమన్నారు. అయితే తాము కోలుకోవడంలో సహాయ బృందాలు ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాము భూమిపై దిగిన దగ్గర నుంచి బలాన్ని తిరిగి పొందడానికి సహాయబృందాలు ఎంతోకృషిచేస్తున్నట్లు తెలిపారు. విల్మోర్ మాట్లాడుతూ.. మానవ అంతరిక్షయానం దేశాలను ఒక్కతాటిపైకి తెస్తుందని అన్నారు. ఇక స్టార్‌లైనర్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యలు, హీలియం లీకేజీల పరిష్కారానికి ఎంతోకృషిచేస్తున్న నాసా, బోయింగ్ టీమ్స్ నిబద్ధతను ఆయన కొనియాడారు. తమకు నాసాపై ఎంతో నమ్మకముందన్నారు. తాము సురక్షితంగా భూమిపైకి చేరడంలో నాసా నిబద్ధతకు సంబంధించి ఇదొక మైలురాయిగా వారు అభివర్ణించారు. గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో (Starliner) సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు వెళ్లారు. ప్రణాళిక ప్రకారం వీరు 8 రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారు అక్కడే చిక్కుకుపోయారు. ఇక వ్యోమగాములు లేకుండానే స్టార్‌లైనర్ కొన్నిరోజులకు భూమిపైకి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే ఉండిపోయారు. అనేక ప్రయత్నాల అనంతరం స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్‌లో వారు ఐఎస్ఎస్ నుంచి సురక్షితంగా భూమిపైకి చేరుకున్నారు.

# భద్రాద్రి రాముని చూతము రారండి

(మొదటిపేజీ తరువాయి)

నిర్మించారు. శ్రీరామ నవమి కల్యాణ బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 12 వరకు కొనసాగనున్నాయి.



### నిత్య దర్శన వేళలు

వేకువజామున 4.30 గంటలకు సుప్రభాత సేవలో రూ.200 టికెట్‌పై పాల్గొనవచ్చు. 5.30 నుంచి 7 గంటల వరకు బాలభోగం నివేదన ఉంటుంది. 8.30 నుంచి 9.30 వరకు సహస్ర నామార్చన నిర్వహిస్తారు. రూ.200 టికెట్‌పై ఒక్కరు లేదా దంపతులకు అవకాశం కల్పిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 వరకు ఆలయ తలుపులు మూసిఉంచుతారు. మధ్నాహ్నం 3 నుంచి రాత్రి 9.30 వరకు దర్శనాలు కల్పిస్తారు. రాత్రి 7 గంటలకు దర్బారు సేవను వీక్షించవచ్చు. రూ.100 రుసుముపై ప్రత్యేక దర్శనం చేసుకోవచ్చు. టికెట్లేవీ లేకుండా పడమర మెట్ల వైపు నుంచి రాజగోపురం గుండా మూలవిరాట్టును దర్శించుకోవచ్చు. స్థానికులు మంగళ, బుధ, గురువారాల్లో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు తమ గుర్తింపు కార్డుతో రూ.100 టికెట్ మార్గంలో ఉచిత దర్శనం చేసుకోవచ్చు.

* 60 ఏళ్లు దాటిన వృద్ధులతో పాటు దివ్యాంగులు, చంటిపిల్లల తల్లులకు ప్రత్యేక దర్శనం కల్పిస్తారు.
* ప్రముఖుల ప్రొటోకాల్ దర్శనాల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. కౌంటర్ వద్ద ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి, ఫొటో తీసి.. కోరుకున్న పూజా టికెట్లు ఇస్తారు.
* బ్రేక్ దర్శనం: కోరుకున్న భక్తులకు రూ.200 టికెట్‌పై రోజూ ఉదయం 9 నుంచి 9.30 వరకు, రాత్రి 7 నుంచి 7.30 గంటల వరకు బ్రేక్ దర్శనానికి అనుమతిస్తారు. ఆలయం చుట్టూ సేవ (ఒక్కరోజుకు): రూ.500
* గరుడ, హంస, హనుమంత, రాజాధిరాజు వాహన సేవ (ఒక్కోదానికి రోజుకు): రూ.1,000

నిత్య కల్యాణం: రూ.1,500

అంతరాలయ అర్చన (ఒక్కరు లేదాదంపతులు): రూ.300

* ఆదివారం మూలవరులకు స్వర్ణ పుష్పార్చన: రూ.500
* శనివారం స్వర్ణ తులసీ దళార్చన: రూ.500

### * పూజల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో

శ్రీరామనవమినాడు నిర్వహించే బ్రహ్మోత్సవాల విశేషాలు, ముక్కోటి ఏకాదశి వేడుకల సమాచారం, ఆలయంలో జరిగే పూజల వివరాలు https:bhadradritemple.telangana.gov.in లో పొందుపరిచారు. యూట్యూబ్ ఛానల్

# పత్తి కొనుగోళ్లలో గోల్‌మాల్!

(మొదటిపేజీ తరువాయి)

విక్రయదారుల మధ్య భారీ తేడాలు ఉండడం, తాత్కాలిక రిజిస్ట్రేషన్ల (టీఆర్‌ల)లో అక్రమాలను తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం వాస్తవాలను ఆరా తీసేందుకు పూనుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని 22 లక్షల మంది రైతులు 44.73 లక్షల ఎకరాల్లో పత్తి వేయగా 25.45 లక్షల టన్నుల మేర దిగుబడి వచ్చింది. పత్తికి మద్దతు ధర లభిస్తున్నందున అత్యధికశాతం రైతులు సీసీఐకే విక్రయిస్తున్నారు. ఈ ఏడాది సీసీఐ 302 కొనుగోలు కేంద్రాలను జిన్నింగ్ మిల్లుల వద్ద తెరిచింది. పంటల నమోదులో పత్తి రైతుల పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈవోల) వద్ద నమోదై ఉంటాయి. ఆ రైతులు నేరుగా సీసీఐకి వెళ్లి వాటిని చూపించి విక్రయించొచ్చు. పంటలను నమోదు చేసుకోని వారు, కౌలు రైతుల కోసం టీఆర్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వ్యవసాయాధికారి ధ్రువీకరణ పత్రం ఇస్తే మార్కెటింగ్ సిబ్బంది టీఆర్ జారీ చేస్తారు. దానిని చూపించి వారు పత్తిని సీసీఐ కేంద్రాల్లో విక్రయించాలి.

### * 13,14,106 మంది విక్రయించలేదా

రాష్ట్రంలో ఇప్పటి వరకు సీసీఐ ద్వారా 21,01,999 టన్నుల పత్తి విక్రయాలు జరిగాయి. వాటికి సీసీఐ రూ.15,557 కోట్లు చెల్లించింది. అంటే రాష్ట్రంలో సాగైన పత్తిలో 82.5 శాతం ఇప్పటికే సీసీఐ వద్దకు చేరింది. కానీ రాష్ట్రంలో 22 లక్షల మంది రైతులు నమోదై ఉండగా.. 8,85,894(40.26శాతం) మంది పేరిటే క్రయవిక్రయాలు జరిగాయి. ఇందులో 8,31,298 మంది పంటల నమోదులో ఉన్నవారు కాగా 54,596 మంది తాత్కాలిక రిజిస్ట్రేషన్లు పొందిన వారు. టీఆర్‌ల ద్వారా 3,65,298 టన్నుల పత్తి కొనుగోళ్లు జరిగాయి. మిగిలిన 13,14,106 మంది రైతులు ఎవరికి విక్రయించారనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ పత్తిని రైతులు వ్యాపారులకు విక్రయించారా? లేదా విక్రయాలకు సంబంధించిన పూర్తిస్థాయిలో గణాంకాలు నమోదు కాలేదా అనే కోణంలో విచారణ జరిపించాలని వ్యవసాయశాఖ భావిస్తోంది.

### * టీఆర్‌ల జారీలోనూ...

రైతుల పేరిట అనర్హులు, వ్యాపారులు, దళారులకు టీఆర్‌లు జారీ చేశారని ఫిర్యాదులు వచ్చాయి. ఏ ధ్రువీకరణ లేకున్నా వారు రైతుల పేరిట ఏఈవోల నుంచి మాన్యువల్‌గా వీటిని పొందారు. ఒక టీఆర్ తీసుకున్న వారికి మళ్లీ ఇవ్వకూడదు. అయితే వందల మంది ఒకటి కంటే ఎక్కువ తీసుకున్నారు. టీఆర్‌లను జారీ చేసిన చోట పత్తిని విక్రయించాల్సి ఉన్నా.. ఇతర ప్రాంతాలకు వెళ్లి విక్రయించినట్లు చూపారు. భద్రాద్రి జిల్లాలో జారీ అయిన టీఆర్‌తో సిద్దిపేట జిల్లాలో విక్రయాలు జరిగాయి. టీఆర్‌ల నమోదు సందర్భంగా రైతుల ఫొటోలు తీయాలి. రైతుల ఫొటోలకు బదులు సినీతారల ఫొటోలతో టీఆర్‌లు ఇచ్చారు. తూకాల్లోనూ అక్రమాలు జరుగుతున్నాయి. నిబంధనల మేరకు 8% నుంచి 12% తేమ ఉంటే క్వింటాలుకు రూ.7,521 చెల్లించాలి. రైతులు తెచ్చిన పత్తికి తేమ సాకుతో నిర్ణీత ధర ఇవ్వని అధికారులు.. దళారులు, వ్యాపారులు తెచ్చిన పత్తికి పూర్తిస్థాయి మద్దతు ధర ఇచ్చినట్లు తెలుస్తోంది.

### * మంత్రి తుమ్మల ఆరాతో...

పత్తి విక్రయాల గురించి వచ్చిన ఫిర్యాదులపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఆరా తీసి వాటిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. పత్తి కొనుగోళ్లలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని సాగుదారులకే పూర్తిగా పంటల వల్ల లబ్ధి కలగాలని, వచ్చే సీజన్‌లో పంటల నమోదు పకడ్బందీగా చేయడంతోపాటు టీఆర్‌ల జారీని డిజిటలైజ్ చేయడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లుగా అధికారవర్గాలు తెలిపాయి.

# హారతి ఇస్తుండగా మంటలు.. గాయపడిన గిరిజా వ్యాస్



జైపుర్: కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి గిరిజా వ్యాస్(79) అగ్నిప్రమాదంలో గాయపడ్డారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్‌లో తన నివాసంలో సోమవారం పూజ చేస్తున్న సమయంలో హారతి ఇస్తుండగా.. ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆమెను ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు.. మెరుగైన వైద్యం కోసం ఆమెను అహ్మదాబాద్‌కు తరలించాలని సూచించారు. ఇంట్లో ఆమె హారతి ఇస్తుండగా దీపం నుంచి మంటలు ఆమె దుపట్టాకు అంటుకోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు గిరిజా వ్యాస్ సోదరుడు గోపాల్ శర్మ తెలిపారు. గిరిజా వ్యాస్ గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రిగా సేవలందించారు. జాతీయ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్‌గానూ పనిచేశారు.

## మహిళా కిసాన్ బ్యాగులొస్తున్నాయ్!

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్: రాష్ట్రంలోని మహిళా రైతులు, కూలీలు ఉపయోగించేందుకు ప్రత్యేకంగా తయారుచేసే మహిళా కిసాన్ బ్యాగులు రాబోతున్నాయి. ఈ మేరకు వరంగల్ జిల్లా మామునూరు పశుసంవర్ధకశాఖ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తలు వీటి మోడళ్లను రూపొందించారు. వీటిని పర్యావరణహితంగా జనపనారతో రూపొందించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వినియోగంలోకి తెచ్చేందుకు వీలుగా వీటి తయారీపై మహిళలకు శిక్షణ ఇచ్చారు. కేవీకే గృహవిజ్ఞాన శాస్త్రవేత్త అరుణజ్యోతి తమ పరిధిలోని వ్యవసాయ క్షేత్రాలను, పశుక్షేత్రాలను సందర్శించారు. అక్కడ మహిళా రైతులు, కూలీలు తమ వెంట తెచ్చుకునే వస్తువుల కోసం సరైన సంచులు లేకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందులను గుర్తించారు. చాలామంది ప్లాస్టిక్ కవర్లలో దుస్తులు, తువ్వాళ్లు, టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్లు, సెల్‌ఫోన్లు తెచ్చుకుంటున్నారు. ఆ కవర్లలో అన్నీ పట్టడం లేదు. వాటర్ బాటిళ్లు ప్లాస్టిక్ బ్యాగుల్లో తేవడం వల్ల నీళ్లు వేడెక్కుతున్నాయి. వీటన్నింటిపై అధ్యయనం చేసిన అరుణజ్యోతి.. మహిళా రైతులు, కూలీల కోసం ప్రత్యేకంగా జనపనారతో మహిళా కిసాన్ బ్యాగుల మోడళ్లను రూపొందించారు. అన్ని వస్తువులతో పాటు వాటర్ బాటిల్, సెల్‌ఫోన్ పెట్టుకోవడానికి వీలుగా వీటిని తయారుచేశారు. ఈ మహిళా కిసాన్ బ్యాగ్ అందరినీ ఆకట్టుకోవడంతో వీటి తయారీని చేపట్టి, విస్తృతంగా వినియోగంలోకి తేవాలని నిర్ణయించారు. మామునూరు కేవీకే అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త రాజన్న, శాస్త్రవేత్త అరుణజ్యోతి హైదరాబాద్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ (నార్మ్)ను సంప్రదించగా.. జ్యూట్ బ్యాగుల తయారీపై మహిళలకు ఎస్సీ ఉప ప్రణాళిక నిధులతో శిక్షణ ఇవ్వడానికి ముందుకొచ్చింది. దీనికి అనుగుణంగా హైదరాబాద్‌లోని నార్మ్‌లో మహిళలకు నాలుగు రోజుల పాటు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనపనారను సమకూర్చుకోవడం, కుట్టు, తయారీపై శిక్షణ ఇచ్చారు. రాజన్న, అరుణజ్యోతిలతో పాటు నార్మ్ ప్రధాన శాస్త్రవేత్త నిర్మల వారికి జ్యూట్ బ్యాగుల తయారీపై అవగాహన కల్పించారు. నార్మ్ అధికారులు జ్యూట్ బ్యాగుల తయారీకి కుట్టు మిషన్లను సమకూర్చడంతో పాటు ఇతర రకాలుగా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళాసంఘాలను సైతం బ్యాగుల తయారీకి ప్రోత్సహిస్తామని కేవీకే శాస్త్రవేత్త అరుణజ్యోతి 'ఈనాడు'కు తెలిపారు.

## మూడు నెలలు మండుటెండలే

(మొదటిపేజీ తరువాయి)

ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించి నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలుచోట్ల సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని ఐఎండీ అధిపతి మృత్యుంజయ్ మహాపాత్ర సోమవారం ఆన్‌లైన్‌లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ''రాబోయే మూడు నెలలపాటు అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు రోజులు ఎక్కువగా వడగాలులు వీస్తాయి. మామూలుగానైతే ఈ మూడు నెలల్లో నాలుగు నుంచి ఏడురోజుల వరకు వడగాలులు నమోదవుతుంటాయి. తెలంగాణ, ఏపీ, కర్ణాటక, రాజస్థాన్, యూపీ, హరియాణా, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువగా వడగాలుల రోజులు కొనసాగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏప్రిల్‌లో దేశంలో చాలా ప్రాంతాల్లో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి'' అని వివరించారు.

### రాష్ట్రానికి వడగళ్ల వాన హెచ్చరికలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న 3 రోజుల్లో కొన్ని జిల్లాల్లో వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. మంగళ, బుధ, గురువారాల్లో చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మొదలై ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 50 కిలోమీటర్లలోపు ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. కాగా, సోమవారం ఆదిలాబాద్‌లో సాధారణం కన్నా 2.4 డిగ్రీలు పెరిగి 41.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.

## దాడిచేస్తే అమెరికాను తీవ్రంగా దెబ్బతీస్తాం

(మొదటిపేజీ తరువాయి)

చారు. తమ దేశంపై దాడికి అమెరికా ప్రయత్నిస్తే ఎదురుదాడి తప్పదని స్పష్టం చేశారు. అగ్రరాజ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తామని హెచ్చరించారు. ''మాపై ఇజ్రాయెల్, అమెరికాలకు ద్వేషం ఎప్పుడూ ఉంది. మాపై దాడి చేస్తామని బెదిరిస్తారు. అయితే వారు చేస్తారని అనుకోవడం లేదు. ఒక వేళ అలాంటి దుస్సాహసానికి ఒడిగడితే.. మావైపు నుంచి తీవ్రస్థాయిలో స్పందన ఉంటుంది. వారిని తీవ్రంగా దెబ్బతీస్తాం. అలా కాకుండా గతంలోలా మా దేశం లోపల చిచ్చు రేపాలని ప్రయత్నిస్తే.. ఆ విషయాన్ని ఇరాన్ ప్రజలే చూసుకుంటారు'' అని ఖమేనీ తెలిపారు. మరోవైపు ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో భూగర్భ ప్రయోగ కేంద్రాల వద్ద పెద్ద సంఖ్యలో క్షిపణులను లాంచ్‌ప్యాడ్‌లపై ఇరాన్ సిద్ధంగా పెట్టినట్లు టెహ్రాన్ టైమ్స్ కథనం వెల్లడించింది. వైమానిక దాడుల కోసం వీటిని ప్రయోగించే అవకాశాలున్నట్లు తెలిపింది.

## ఇద్దరికి చెరో మిలియన్ డాలర్లు

(మొదటిపేజీ తరువాయి)

గ్రీన్ బే: విస్కాన్సిన్ సుప్రీంకోర్టు ఎన్నికల ఓటర్లిద్దరికి చెరో మిలియన్ డాలర్లను ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అందజేశారు. వారిని తమ రాజకీయ గ్రూపునకు అధికార ప్రతినిధులుగా ప్రకటించారు. డొనాల్డ్ ట్రంప్ ఎజెండాను అమలు చేయడానికి, భవిష్యత్తు తరాల బాగుకు ఈ ఎన్నికల్లో విజయం సాధించడం కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కేవలం ఈ ఎన్నికల కోసం మస్క్.. 20 మిలియన్ డాలర్లను ఖర్చు చేస్తున్నారు. ఇలా డబ్బులు ఇవ్వడాన్ని అడ్డుకోవాలని డెమోక్రాట్లు వినిపించిన వాదనలను కోర్టులు తోసిపుచ్చాయి. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 43తో లిబరల్ జడ్జీల ఆధిపత్యం కొనసాగుతోంది.

### ఎందుకు ముఖ్యం?

విస్కాన్సిన్‌లోని జిల్లాల పునర్వ్యవస్థీకరణను హైకోర్టు చేపడుతోంది. దీనివల్ల డెమోక్రాట్లకు రెండు కాంగ్రెస్ సీట్లు అదనంగా గెలుచుకోవడానికి అవకాశముంటుంది. ఇప్పటికే అమెరికా చట్టసభల్లో ట్రంప్ ప్రభుత్వానికి అత్తెసరు మెజారిటీ ఉంది. అదే జరిగితే బిల్లులను ఆమోదింపజేసుకోవడం రిపబ్లికన్లకు కష్టమవుతుంది. 'విస్కాన్సిన్ సుప్రీంకోర్టు జిల్లాల పునర్వ్యవస్థీకరణను ఆమోదిస్తే రెండు సీట్లు కోల్పోయి రిపబ్లికన్లకు ఇబ్బంది కలుగుతుంది. అప్పుడు చట్టసభల్లో డెమోక్రాట్లు ముఖ్యమైన సంస్కరణలను అడ్డుకుంటారు' అని మస్క్ పేర్కొన్నారు.

## వాట్సప్‌లో ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు

(మొదటిపేజీ తరువాయి)

చేయనున్నారు. ఇందు కోసం ఒక్కో విద్యార్థి మార్కులను పీడీఎఫ్ రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఇవే షార్ట్ మెమోలుగా ఉపయోగపడనున్నాయి. గతంలో ఫలితాలు ఇచ్చి, ఆ తర్వాత షార్ట్ మెమోలను ఆన్‌లైన్‌లో ఉంచేవారు. ఈసారి వాట్సప్‌లో ఫలితాలు ఇస్తున్నందున పీడీఎఫ్ రూపంలో మార్కులు ఇవ్వనున్నారు.

# సంక్షేమ పథకాలను అందించడం కోసమే.. బిజెపి పోరాటం

* **నేలపట్ల, రెడ్డిబావి గ్రామాలలో బిజెపి సమావేశాలు**
* **కైరంకొండ అశోక్**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఎన్నికల హామీలైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బిజెపి పోరాడుతుందని బిజెపి మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్ అన్నారు. చౌటుప్పల్ మండలం నేలపట్ల, రెడ్డిబావి గ్రామాలలో బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులై లబ్ధి పొందని ప్రజలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల హామీలు మహిళలకు మహాలక్ష్మి పథకం రూ.2500లు, వృద్ధాప్య పింఛన్లు చేయూత రూ.4వేలు, విద్యార్థినులకు స్కూటీలు, రైతు భరోసా పథకాలపై అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కైరంకొండ అశోక్ మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా 6గ్యారంటీ పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అధికారం చేపట్టి 15నెలలు గడుస్తున్నా, అర్హులకు హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రూ.2వేల నుంచి రూ.4వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చలేదని, మహాలక్ష్మి పథకం కింద ప్రతి గృహినికి రూ.2500లు ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని దుయ్యబట్టారు. అర్హత ఉంది పథకాలకు నోచుకోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతున్నారని, వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఈ దరఖాస్తులను తహసిల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్లకు అందజేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చినకాని మల్లేశం, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రాధారపు సత్తయ్య, బిజెపి సీనియర్ నాయకులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ బాతరాజు సాయిలు, పంతంగి మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, బీజేపీ నేలపట్ల నాయకులు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పబ్బతి శేఖర్, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు పబ్బు కుమార్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీ గౌడ్, ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షుడు బుట్టి శ్రీనివాస్, 4వ బూత్ అధ్యక్షుడు చౌట సంపత్, 5వ బూత్ అధ్యక్షుడు చౌట శివకుమార్, నాయకులు ఒగ్గు కుమార్, చిన్నం బాలరాజు, కనకాచారి, చిన్నం రమేష్, పాలమాకుల సాయి, మద్దోజు శివ, పి అశోక్, బుట్టి లింగస్వామి, చౌట శ్రీనివాస్, భూత్ అధ్యక్షుడు నందగిరి వెంకటేష్, దిండు భాస్కర్, నందగిరి రమేష్, గుండ్లపల్లి రాంప్రసాద్, శ్రావణ్, కుమార్, నూకల సాయి కిరణ్, నరసింహ, భాస్కర్, నర్సింహ్మా, కార్తీక్, మనోజ్, సాయి తేజ్, నాని, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి , ప్రజాస్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో రంజాన్ పండుగను పురస్కరిం చుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈద్గ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు దోహదం

* **బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్**



రాజపేట, (ప్రజాస్ఫూర్తి) : ప్రజల బాటసారుల ప్రయాణికుల దాహార్తిని వేసవికాలంలో తీర్చేందుకు జైశ్రీరామ్ ఫౌండేషన్ వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, వారి సేవల ఆదర్శంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద ఆదివారం జై శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ప్రారంభించారు. రాజపేట మండల కేంద్రంలోని ప్రజలకు, వివిధ పనుల నిమిత్తం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, బాటసారులు రాజపేటకు వచ్చిన సమయంలో దాహార్తి తీర్చేందుకు జైశ్రీరామ్ ఫౌండేషన్ వారు ఏర్పాటుచేసిన చలివేంద్రం ఉపయోగపడుతుందని, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి శ్రీనివాస్, చెలమనపల్లి లక్ష్మణ్ ,మెడిశెట్టి సత్యనారాయణ, జెన్న సిద్ధులు, చిగుళ్ల బీరయ్య, సంఘం మధు,బిర్రు సురేష్, కోయ ఉపేందర్, అంకతి భాస్కర్, కోయ మధు,గుర్రం శ్రవణ్, సంగం వేణుగోపాల్, పొన్న సంతోష్, ది డ్డి సత్తయ్య, సకినాల చిరంజీవి, కొన్నె విజయ్, కాకళ్ల సిద్ధులు, నగపూరి పుల్లయ్య, అనిల్ పాల్గొన్నారు. జైశ్రీరామ్ ఫౌండేషన్ వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ప్రజలకు నూతన విశ్వాస నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను ఊట్కూరు అశోక్ గౌడ్ తెలిపారు. ఈ సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అశోక్ గౌడ్ ఆశించారు.

## బొమ్మలరామారం లో ప్రధాని నరేంద్ర మోదీ మాన్ కీ బాత్ కార్యక్రమం




యాదాద్రి భువనగిరి , (ప్రజాస్ఫూర్తి ) : దేశ ప్రధాని నరేంద్ర మోదీ మాన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల బిజెపి పార్టీ కార్యాలయంలో మాలోత్ వినోద్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం విక్షించటం జరిగింది ఈ కార్యక్రమం జిల్లా నాయకులు, మండల నాయకులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో ఘనంగా గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి దశమ వార్షికోత్సవ వేడుకలు

* **శ్రీ రేణుక ఎల్లమ్మ చరిత్ర యక్షగాన ప్రదర్శన**







చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం గ్రామ ఖచ్చీరు వద్ద విశ్వావసు ఉగాది రోజున గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి దశమ వార్షికోత్సవ కార్యక్రమాలు ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనారాయణ యక్షగాన బృందం వెంకీర్యాల వారిచే శ్రీ రేణుక ఎల్లమ్మ చరిత్ర యక్షగానం ప్రదర్శించారు. యక్షగానం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. యక్షగానంను తెల్లవార్లు సుమారు 10గంటలు నిర్విరామంగా అత్యద్భుతంగా ప్రదర్శించారు. అంతకు ముందు శ్రీ మార్కండేయ బాల భక్త సమాజం కొయ్యలగూడెం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. జాహ్నవి రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులచే కూచిపూడి నృత్య కళా ప్రదర్శన నిర్వహించారు. శేఖర్ కళాబృందం పలివెల వారిచే జముడికె ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పలువురు ప్రముఖ యక్షగాన కళాకారులను సమితి తరపున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి సైదులు గౌడ్ అధ్యక్షుడు గ్యార కృష్ణయ్య, సమితి ప్రతినిధులు ఎరుకల మల్లేశం గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, దొడ్డి రాములు, బడుగు శ్రీరాములు, బడుగు బాలరాజు, పుర ప్రముఖులు చిక్క నర్సింహ్మ, ఉబ్బు వెంకటయ్య, బొంగు జంగయ్య గౌడ్, డాక్టర్ శ్వేతా ప్రియాంక సుధీర్, డాక్టర్ జెల్ల రామదాసు, బొబ్బిళ్ళ మురళి, బడుగు లక్ష్మయ్య, గోశిక స్వామి, ముత్యాల భూపాల్ రెడ్డి, వీసం చంద్రారెడ్డి, రత్నం నరసింహారెడ్డి, గోష్క బిక్షపతి, కొండూరు వెంకన్న, బొబ్బిళ్ళ శ్రీరాములు, ఉప్పల కృష్ణ గుప్తా, సుర్వి నర్సింహా గౌడ్, చింతకింది అంజయ్య గౌడ్, రావుల స్వామి, కంచరకుంట్ల రాంరెడ్డి, పాశం రామరాజు, పోలోజు రాజు, బొడిగ ప్రభాకర్, గోశిక రాజేందర్, అర్థ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయ యాత్ర శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి , ప్రజాస్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఏప్రిల్ 12 శనివారం తేదీన భువనగిరి పట్టణంలో జరగబోయే వీర హనుమాన్ విజయ యాత్ర శోభాయాత్ర విజయవంతం చేయడం కోసం భువనగిరి పట్టణం బ్రాహ్మణవాడలోనీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సమావేశం నిర్వహించి వీర హనుమాన్ విజయ యాత్ర శోభయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తోట భాను ప్రసాద్ మాట్లాడుతూ జరగబోయే ర్యాలీలో యువకులు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హిందువులందరూ పరిపూర్ణంగా ఈ శోభాయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.. హిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన యువత తరలివచ్చి శోభాయాత్రని విజయవంతం చేసి హిందూ సంఘటన శక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కోశాధికారి చామ రవీందర్ జిల్లా సామాజిక సమరసత కన్వీనర్ కేమోజు మల్లికార్జునచారి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేరు వేణు విహెచ్పి భువనగిరి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్ సత్సంగ్ ప్రముఖ్ వల్లబోజు సతీష్ జిల్లా బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ బింగి భరత్ కుమార్ బజరంగ్దళ్ భువనగిరి పట్టణ కన్వీనర్ నమిలె నవీన్ ఆర్ఎస్ఎస్ సుదగాని ఆంజనేయులు ఎం కె శ్రీధర్ హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, హిందువాహిని జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ చందు, పట్టణ అధ్యక్షులు రామరాజు, ప్రధాన కార్యదర్శి ఉడతల భరత్, విహెచ్పి రామన్నపేట ప్రఖండ అధ్యక్షులు నోముల శ్రీనివాస్, అధ్యక్షులు కొండూరు శంకర్, బచ్చు రమేష్ ,పట్టణ సత్సంగ్, ప్రముఖ్ శ్రీనివాస్ చారి, భువనగిరి మండల కార్యదర్శి రెడ్డబోయిన బాలరాజు, బీబీనగర్ మండల అధ్యక్షులు రాజు, బీజేవైఎం పట్టణ అధికార ప్రతినిధి సాయికిరణ్, సాయి కృష్ణ, నాగరాజు, మల్లికార్జున్ , రావుల సంతోష్ , వాస సాయి చరణ్, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ హిందువాహిని ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హిందూ ముస్లింల సమైక్యతకు రంజాన్ పండుగ మరింత దోహదం



రాజపేట, (ప్రజాస్ఫూర్తి) : హిందూ ముస్లింల సమైక్యతకు రంజాన్ పండుగ మరింత దోహదపడుతుందని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు తెలిపారు. రాజాపేట మండలంలో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలను విరమించి రంజాన్ పండుగ రోజు వేకువ జామున కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధ నలు సామూహికంగా జరుపుకొని పేదలకు వస్తువులు, నగదు, బట్టలను దానం చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆలింగణం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, ఎంపీడీవో కే నాగవేణి, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఇతర నాయకులు ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, ఓబిసి అధ్యక్షులు బొంత సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమగాని బాలు, పోలీసులు ముస్లిం సోద రులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

## భువనగిరి పట్టణంలోని ఈద్గా లో రంజాన్ వేడుకలు



యాదాద్రి భువనగిరి, (ప్రజాస్ఫూర్తి) : భువనగిరి పట్టణం లో ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలక్టర్ హన్మంతరావు ముస్లిం సోదరులకు కు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సందర్భంగా కార్యకర్తలు ఇంట్లో భోజనం చేసారు ఈ కార్యక్రమం లొ గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ. కూర వెంకటేష్. పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పోత్నాక్ ప్రమోద్ కుమార్. తాంగేళ్లపల్లి రవి కుమార్. బర్రె జహంగీర్. సత్య నారాయణ ఈరాపాక నర్సింహా.మజర్. సలాద్దీన్,ఎంఎ రహీమ్. సమీర్. ఆమెర్. బురహన్, సల్మాన్ ఫరూక్, బెండ శ్రీకాంత్ తదితరులు పాల్గున్నారు

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బట్టలు స్వీట్స్ పంపిణీ



యాదాద్రి భువనగిరి రాజాపేట, (ప్రజాస్ఫూర్తి) : రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా మహమ్మద్ అన్వర్ తల్లి దండ్రులు అయినటువంటి మహమ్మద్ జాఫర్ మియా, మహమ్మద్ జమీల బేగం, లను గుర్తు చేసుకుంటూ వారి జ్ఞాపకార్థంగా రాజపేట మండలం సోమరం గ్రామంలో వారి కుమారుడు మహమ్మద్ అన్వర్ బట్టల, స్వీటు పంపిణీ చేశారు. వారి తల్లి దండ్రులు గుర్తు చేసుకుంటూ. ఈ కార్యక్రమం చేపట్టారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకోవాలి

* **రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి**




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత కలెక్టరేట్ కార్యాలయాలలో, ఎంపీడీవో ఆఫీసులలో, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినందున అక్కడ ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఫిజికల్ గా అప్లికేషన్లు తీసుకొని కరెక్ట్ గా ఉన్నది లేనిది చెక్ చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ, రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. నిరుద్యోగులైన యువత ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకొని ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేసిన తర్వాత వాటిని తీసుకొని కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన హెల్ప్ డెస్క్ లలో ఆన్లైన్లో ఎంట్రీ చేస్తున్నామని, తమరి సూచనలు ప్రకారము హెల్ప్ డేస్ కార్యాలయంలో ఫిజికల్గా అప్లికేషన్లు అందుబాటులో ఉంచి తీసుకుంటామని అన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మైనార్టీ అధికారి సంజీవరావు, ఎస్సీ కార్పొరేషన్ ఉపేందర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అనసూయ, మెప్మా పిడి రాజేష్, డి ఆర్ డి ఓ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట పట్టణంలో ఘనంగా ఉగాది వేడుకలు



యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వగృహంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా యాదగిగుట్ట ఆలయ అర్చకులచే శ్రీ విశ్వక్సేన ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పంచాంగ శ్రవణాన్ని పఠనం చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. వీరితో పాటు యాదగిరిగుట్ట మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయి లయ్య మాట్లాడుతూ తెలుగువారి తొలి పండుగ ప్రతి ఒక్కరు చాలా సంతోషంగా తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు పట్టం కడుతూ జరుపుకునే పండుగ ఉగాది పండుగ అన్నారు. ఈ ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర నలుమూలల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయని, ప్రముఖ దేవాలయాల్లో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని. ఈ నేప థ్యంలో యాదిగిరిగుట్టలోని తమస్వగృహంలోకూడాఆలేరునియోజకవర్గప్రజలు,తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించామని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు..ఈ సంవత్సరం రైతులకు మంచి రోజులు రానున్నాయని ఇటు పకృతి పరంగా ప్రభుత్వం పరంగా రైతులకు మంచి జరుగుతుందని ఆశించారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా సమృద్ధిగా కురుస్తాయని, ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుంటామని బీర్ల ఐలయ్య తెలిపారు.



## చౌటుప్పల్ లో ఘనంగా రంజాన్ వేడుకలు

* **ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు**
* **చౌటుప్పల్ ఈద్గా వద్ద అయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ**






చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపాలిటీ, మం డల వ్యాప్తంగా రంజాన్ పర్వదిన వేడుకలను సోమవారం ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. నెల రోజుల పాటు భక్తితో చేసిన ఉపవాస దీక్షలను విరమించారు. వేకువ జామునే నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్దకు వెళ్లారు. సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ రంజాన్ పం డుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ్మా గౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, పస్తం గంగ రాములు చౌటుప్పల్ లోని ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వేసవి దృష్ట్యా ముస్లిం సోదరులకు చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఈద్గా వద్ద అయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు ఇళ్లకు వెళ్లే ముందు ట్రస్ట్ సభ్యులు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన అయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ నిర్వాహకులను ప్రజా ప్రతినిధులు, ముస్లిం సోదరులు ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులు చేస్తున్న పోరాటంపై ప్రభుత్వ వైఖరి సరికాదు

* **అక్రమంగా అరెస్టులు చేయడం సిగ్గు చేటు**
* **ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్ :హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ (హెచ్సియు) భూములు అమ్మవద్దని విద్యార్థులు చేస్తున్న పోరాటంపై ప్రభుత్వ అవలంబిస్తున్న వైఖరి సరికాదని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మకుండా విద్యార్థులు శాంతియుతంగా పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీ ఛార్జీలు చేస్తూ అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని, ఒకవైపు ప్రజాపాలన అంటూ ప్రశ్నిస్తున్న విద్యార్థుల గొంతు నొక్కేయడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధానం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది విద్యార్థుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో ఈ రోజు విద్యార్థులపై లాఠీఛార్జీ చేయడం, అక్ర మంగా అరెస్టు చేయడం సరైంది కాదని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేట్ కంపెనీలకు అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థులలందరినీ ఒకటి చేసి రాష్ట్ర, జిల్లాల, మండలాల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## గోర్ బోలీ భాషను శాసన సభలో తీర్మాణం చేయడం చారిత్రాత్మకం

* **రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: గోర్ బోలీ భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూలోకి చేర్చాలని తెలంగాణ శాసన సభలో తీర్మాణం చేసి, కేంద్రానికి పంపడం చారిత్రాత్మకమని ముస్తాబాద్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ నాయక్ అన్నారు. గోర్ బోలీ భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూలోకి చేర్చాలని తెలంగాణ శాసన సభలో తీర్మాణం చేసిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముస్తాబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ముస్తాబాద్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ నాయక్ ఆధ్వర్యంలో నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా జాతి అయిన లంబాడి భాషను లిపి రూపంలో భారత రాజ్యాంగంలో పొందుపరచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గోర్ బోలీ లంబాడ భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. తమ భాషను, సంస్కృతిని గుర్తించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అసెంబ్లీలో మంత్రి జూపల్లి కృష్ణారావు 20 నిమిషాల పాటు ప్రస్తావించిన విషయాలను తెలియజేశారు. భారత దేశంలో 11 రాష్ట్రాలలో మాట్లాడే భాషగా ఉందని తెలిపారు. అంతేకాకుండా రాజస్థాన్ మేవడ్ నుంచి వచ్చిన సంతతి అని తెలియజేశారు. భారత దేశంలో లంబాడాలు మాట్లాడే భాష గోర్ బోలిని లిపిగా గుర్తించడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, తమ సంస్కృత్తి, సంప్రదాయాలకు గౌరవించిన గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ నాయక్, ఎఎంసి డైరెక్టర్ లకావత్ మున్యా నాయక్, ఎఐబిఎస్ఎస్ మండల అధ్యక్షుడు లకవత్ నర్సింగయ, లకావత్ మున్యా నాయక్, శ్రీనివాస్, చంద్రు, నవీన్, మోహన్, సూర్య బాబు, గురు బాబు తదితరులున్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

**: ఎస్పీ రోహిత్ రాజు**

* **పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులకు ఘన సన్మానం**




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్క రించారు. ముందుగా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్సై పనిచేస్తూ ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన సూరిశెట్టి శ్రీనివాసరావు ని ఎస్పీ ఘనంగా సత్కరించడం జరిగింది.పోలీస్ శాఖలో నిత్యం విధుల నిర్వహణలో ఉండే అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా వాటిని పరిష్కరించే విధంగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన శ్రీనివాసరావు గారి సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం అశ్వరావుపేటలో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన రెహమాన్ ని , అనారోగ్య సమస్యలతో వాలంటరీ రిటైర్మెంట్ పొందిన ఏఆర్ హెడ్ కాని స్టేబుల్ వజ్జ రామయ్య ని పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధి కారులు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనం దంగా గడపాలని అన్నారు.గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని సోమ వారం పదవీ విరమణ పొందిన అధికారులు ఎస్పీ కి వివరించి కృత జ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణా రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, పోలీస్ ఆఫీసర్స్ అసో సియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రంజాన్ విందు కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ , టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగంలు పాల్గొన్నారు. ఈ విందు కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాధు ప్రతాప్ రెడ్డి,బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు ,మూసాపేట్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రఘు,కూకట్పల్లి జివిఆర్ , డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మతసామరస్యానికి వేదిక 'కొత్తగూడెం నియోజకవర్గం'

* **మోడీ నిర్ణయాలతో ముస్లిం హక్కులకు ప్రమాదం**
* **కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : అనాది నుంచి మాతారసమరస్యానికి వేదికగా, ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమాతలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను సందర్భంగా సోమవారం బోడగుట్ట ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భిన్న మతాలు, విభిన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకార్త్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు. ముస్లింలకు రాంజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే



కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చేందుకు పూనుకుందన్నారు. రంజాన్ మాసంలో ఈ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యంగా పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ఈద్గాల అధ్యక్షులు ఫారూఖ్ ఏస్థాని, డిఎస్పీ రహమాన్, అబిద్ హుస్సేన్, జహంగీర్ షరీఫ్, రబ్ సహాబ్, యూసుఫ్, జావీద్ సాటే, బాసిత్, ఖాద్రి, యాకుబ్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ముస్లీంల పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మూసాపేట్ వాస్తవ్యులు చున్నుపాష ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ రంజాన్ పర్వదిన వేడుకలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రంజాన్ మాసం మొత్తం చేసిన ప్రార్థనలు మీకు అదృష్టాన్ని కలిగించాలని, మీ జీవితంలో ఆనందాన్ని అందించాలని కోరుకుంటూ అందరితో శాంతియుతంగా కలిసి మెలిసి ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలన్నారు. ఈ వేడుకలు పాల్గొన్నటువంటి వారందరినీ ఆత్మీయంగా పలకరించి, ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అపంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు ని చున్నుపాష సన్మానించి ఆత్మీయ ఆలింగనం (అలై బలై) చేసుకున్నారు.

## నిజాంపేట్ లో ఘనంగా రంజాన్ వేడుకలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ ఈద్గా లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ సయ్యద్ సలీమ్, అధ్యక్షులు ఖాన్, ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ , ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి , కొలన్ జీవన్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె ఎస్ ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఘనంగా రంజాన్ వేడుకలు

శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తాలో గల ఈద్గా లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ లు పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన లు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అనిఅన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. డివిజన్ లో ఉన్న ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పై మంత్రి తుమ్మల వాస్తవాలు వెల్లడించాలి

* **ప్రాజెక్టు నిర్మానానికి తగిన నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలి.**
* **సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా రైతాంగానికి సాగునీళ్ళు ఇవ్వకుండా తరలించే కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదనీ, జిల్లా రైతాంగానికి నీళ్ళు ఇచ్చిన తర్వాత నే ఇతర ప్రాంతాలకు తీసుకుని వెళ్ళాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సాగునీటి కోసం జిల్లా వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన సిపిఎం. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీళ్ళు ఇవ్వకుండా తరలించే కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదని , ప్రాజెక్టు నిర్మాణం పై మంత్రి తుమ్మల వాస్తవాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. సోమవారం మంచికంటిభవన్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రికా విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి తుమ్మల గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకువచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం లో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం లో జరుగుతున్న వాస్తవాలు వెలికి తీయడం కోసం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా నాయకత్వంతో కలిసి సీతారామ ప్రాజెక్టు నిర్మిస్తున్న కుమ్మరిగూడెం నుంచి జూలూరుపాడు వరకు ప్రాజెక్టు,పంప్ హౌస్ లు, కాల్వలు పరిశీలించామని తెలిపారు, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు పెంచి ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న చెరువులకు పిల్ల కాల్వల ద్వారా అనుసంధానం చేస్తూ సాగు నీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు,పాత డిజైన్ ప్రకారం రోళ్ళపాడు కునీళ్ళు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఏప్రిల్ 12 న కొత్తగూడెం లో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని, జిల్లా రైతాంగం మొత్తం కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్త ఉద్యమానికి సిపిఎం శ్రీకారం చుట్టిందని తెలిపారు,ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదోళ్ల పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్

* **కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదోళ్ల పక్షపాతి ప్రభుత్వం అని కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా వైట్ రేషన్ కార్డుదారులకు ఇచ్చే దొడ్డు బియ్యం కు బదులు ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. శ్రీమంతులు తినే సన్న బియ్యం.. ఇకపై పేదలూ సైతం తింటారని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అర్హులందరికీ తమ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రేషన్ కార్డులోని సభ్యులు ఒక్కొక్కరికీ 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉగాది పండగ రోజు ఈ పథకం ప్రారంభించడం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టేందుకే ఈ సన్నబియ్యం పథకం అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పండగలకే కాదు.. ప్రతిరోజూ పేదలకు తెల్ల అన్నం తినాలని ఆయన ఆకాంక్షించారు. పేదలకు ఆహార భద్రత కోసమే ప్రజాపంపిణీ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. పీడీఎస్‌ను 70 ఏళ్ల క్రితమే కాంగ్రెస్ అమలు చేసిందని స్పష్టం చేశారు. పేదలు దొడ్డు బియ్యం తినడం లేదని మిల్లర్ల మాఫియాలోకి వెళ్తోందని విమర్శించారు. దొడ్డు బియ్యంతో ఏటా రూ.10 వేల కోట్ల దోపిడీ చేస్తున్నారని సతీష్ రెడ్డి చేస్తున్నారని వివరించారు.ఈ సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. చరిత్రలో ఎవరు సీఎం అయినా ఈ పథకం కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు ఇది తెలంగాణ ప్రజల అదృష్టమని ఆయన అభివర్ణించారు. సన్న బియ్యం ఇస్తామని ప్రచారం చేసుకున్న గత ప్రభుత్వం ప్రజలకు దొడ్డు బియ్యం ఇచ్చిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఇస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయా ప్రాంతాలలోని రేషన్ షాపుల వద్ద కు వెళ్లి సన్న బియ్యం పథకం గురించి లబ్ధిదారులకు వివరించాలని కోరారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు





జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : ముస్లీంల పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎంటీ లోని ఈద్గా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంటి ఈద్గా వద్ద నిర్వహించిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ పాల్గొని ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగి అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి జీవితాన్ని ఆనందంతో నింపి పుణ్యకార్యాల వైపు ప్రజలంతా చైతన్యమై ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మైనారిటి నాయకులు, స్థానిక సంక్షేమ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పర్వదినం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దుమ్ నగర్ లోని మజీద్ ఏ అక్సా ఈద్గా వద్ద కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వేడుకలకు స్థానిక కార్పొరేటర్ కొలుకులు జగన్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కొలుకుల జైహింద్, మైనార్టీ నాయకులు ఎండి. మెహమూద్, ఎండి. ఆజాం, ఎండి. హాజీ, బిఆర్ఎస్ నాయకులు డి.పాపుల్ గౌడ్, కొలుకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## కంచ గచ్చిబౌలి భూముల వివాదం.. 2 డాక్యుమెంట్లు విడుదల చేసిన ప్రభుత్వం

హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై తెలంగాణ ప్రభుత్వం 2 డాక్యుమెంట్లు విడుదల చేసింది. వాటి ప్రకారం.. 2004 ఫిబ్రవరి 3న 534.28 ఎకరాల భూమిని ప్రభుత్వానికి హెచ్‌సీయూ అప్పగించింది. అదేరోజు గోపనపల్లిలో 397.16 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం హెచ్‌సీయూకి కేటాయించింది. సంబంధిత డాక్యుమెంట్లపై హెచ్‌సీయూ అప్పటి రిజిస్ట్రార్, శేరిలింగంపల్లి అప్పటి రెవెన్యూ అధికారులు సంతకాలు చేశారు.

### ఇద్దరు వ్యక్తుల అరెస్టు

కంచి గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఆందోళన చేసిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు మాదాపూర్ డీసీపీ వెల్లడించారు. "ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో కంచ గచ్చిబౌలిలోని టీజీఐఐసీకి చెందిన 400 ఎకరాల భూమిని చదును చేసేందుకు అధికారులు వచ్చారు. అదే సమయంలో హెచ్‌సీయూకి చెందిన కొంతమంది ఆందోళనకు దిగారు. జేసీబీలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. రాళ్లు, కర్రలతో పోలీసులపై దాడి చేశారు. ఈ ఘటనలో మాదాపూర్ ఏసీపీకి గాయాలయ్యాయి. మొత్తం 53 మందిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించాం. సొంత పూచీకత్తుపై విడుదల చేశాం. అయితే, హెచ్‌సీయూకి సంబంధంలేని ఇద్దరు బయటి వ్యక్తుల్ని అరెస్టు చేశాం" అని డీసీపీ వివరించారు.

## హెచ్‌సీయూ విద్యార్థుల ఆందోళనలకు అండగా ఉంటాం

**: కేటీఆర్**



హైదరాబాద్: ఏం హక్కు ఉందని భూములు అమ్ముతున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ.. ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూములు చదును చేస్తున్నారని, హెచ్‌సీయూ భూములపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ వ్యవహారంపై హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు స్పందించాలని డిమాండ్ చేశారు.

## ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం ఎగుమతులు ప్రారంభం

కాకినాడ: ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం ఎగుమతులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. కాకినాడ పోర్టు నుంచి అక్కడికి బియ్యం రవాణా చేస్తున్నారు. తాజాగా ట్రంగ్ ఎన్ నౌక ద్వారా 12,500 టన్నుల ఎంటీయూ 1010 రకం బియ్యాన్ని ఎగుమతి చేశారు. మొత్తం 8 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేసేందుకు ఫిలిప్పీన్స్‌తో తెలంగాణ ఒప్పందం కుదుర్చుకుంది.







## యోగా లేదా జిమ్..
# ఏది బెస్ట్ ఆప్షన్?

శరీరాన్ని ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే యోగా లేదా వ్యాయామం చేయాల్సిందే.. ప్రస్తుతం ఎక్కువ మంది ఊబకాయం సమస్యతో సతమతమవుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో జిమ్‌లో చెమటలు కక్కుతున్నారు. కొంతమంది వ్యాయామ శిక్షణపై దృష్టి పెడతారు. శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం వ్యాయామం అనే శారీరక ప్రక్రియను చేస్తారు. ఇలా చేయడం వలన శారీరకంగానే కాదు మనసికముగా కూడా అనేక ప్రయోజనాలను పొందుతారు.మరోవైపు ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలను దూరం చేసుకోవాలనుకునే వారు యోగా, ప్రాణాయామం చేస్తుంటారు. యోగాతో మీరు ఏకాగ్రత నేర్చుకుంటారు. యోగా .. జిమ్ వర్కౌట్‌లలో ఏది బెటర్ అనే ప్రశ్న కొంతమందికి ఎప్పుడూ మనసులో ఉంటుంది. ఈ విషయంపై కల్ట్ ట్రాన్స్‌ఫార్మ్ యోగా ఎక్స్‌పర్ట్ దివ్య రోల్లా అనేక విషయాలను చెప్పారు. ఆరోగ్యంగా ఉండాలంటే శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవడం చాలా అవసరమని చెబుతున్నారు. దీంతో ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. అంతేకాదు మన శరీరంలోని కండరాలు కూడా ఫ్లెక్సిబుల్‌గా ఉంటాయి. యోగా, జిమ్ వ్యాయామాల మధ్య వ్యత్యాసం ఉంది. ఈ రెండింటి మధ్య తేడా గురించి ముందుగా చెప్పుకుందాం.

**యోగా అంటే ఏమిటి?**

యోగా అనేది భౌతిక భంగిమలు, ధ్యానం, లోతైన శ్వాసలతో కూడిన ఒక పురాతన అభ్యాసం. యోగా అనేది శరీరం, మనస్సు, ఆత్మ ఐక్యంగా ఉండే ఆధ్యాత్మిక ప్రక్రియ. ఈ పదం హిందూమతం, జైనమతం, బౌద్ధమతంలో ధ్యాన ప్రక్రియకు సంబంధించినది. యోగా అనేది సంస్కృత పదం యుజ్ నుండి వచ్చింది. అంటే సేకరించడం లేదా బంధించడం. యోగా ఒక ఆధ్యాత్మిక క్రమశిక్షణ. యోగాలో సూర్య నమస్కారంతో సహా అనేక ఆసనాలు, ప్రాణాయామం ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు గణనీయంగా యోగా పట్ల ఆసక్తిని చూపిస్తున్నారు.

**జిమ్ వ్యాయామం**

జిమ్ గురించి అందరికీ తెలుసు. వ్యాయామశాలలో వివిధ యంత్రాలతో పాటు గాడ్జెట్లను ఉపయోగించి వ్యాయామం చేస్తారు. ఫిట్ , టోన్డ్ బాడీని పొందడానికి చాలా మంది జిమ్‌కి వెళ్తుంటారు. ప్రజలు జిమ్‌కి వెళ్లి కార్డియో, కాళ్లు , వెయిట్ లిఫ్టింగ్ వంటి వివిధ వ్యాయామాలు చేస్తారు.

**రెండింటిలో ఏది మంచిది?**

రెండు ఆరోగ్యానికి మేలు చేసేవే అని యోగా ఎక్స్‌పర్ట్ దివ్య రోలా చెబుతున్నారు. యోగాలో శ్వాస నియంత్రణ అంటే ప్రాణయ, ఆసనం .. యోగా నిద్ర వంటి అంశాలు ఉంటాయి. ఇది శరీరం, మనస్సు రెండింటినీ రిలాక్స్ చేస్తుంది. అదే సమయంలో జిమ్ వ్యాయామంలో శక్తి శిక్షణ ఉంటుంది. ఇది జీవక్రియ. కండరాలకు మంచిది. నిపుణుల అభిప్రాయం ప్రకారం మీ శరీర తత్వాన్ని తెలుసుకోండి. మరింత సౌకర్యవంతంగా ఉన్న వాటిని ఆచరించండి.





# వెజిటేరియన్స్ ఎక్కువగా ఉన్న దేశాలెంటో తెలుసా

కొంతమంది చిన్నప్పటి నుంచీ మాంసాహారులు అయినప్పటికీ.. కారణాలు ఏమైనా కాలక్రమంలో శాకాహారులుగా మారిపోతున్నారు. ఇంకొంత మంది పుట్టినప్పటి నుంచీ శాకాహారులుగా ఉన్నా తదనంతర కాలంలో మాంసాహారులవుతున్నారని అంటుంటారు. ఏది ఏమైనప్పటికీ.. ఎవరు ఎలా మారినప్పటికీ.. శాకాహారం తినడమా, మాంసాహారం తినడమా అనేది పూర్తిగా వ్యక్తిగత ఎంపికనే చెప్పాలి. అయితే ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా చలా మంది ఇప్పుడు శాకాహారాన్ని అవలంభిస్తున్నారని అంటుంటారు. లైఫ్ స్టైల్ ఛేంజ్ లో భాగంగా ఆహారపు అలవాట్లనూ మారుస్తున్నారు. కొంతమంది హెల్త్ కాన్షియష్ కాస్త ఎక్కువగా ఉండి కూడా ఇలాంటి నిర్ణయాలు చేస్తున్నారని చెబుతుంటారు. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా శాకాహారుల సంఖ్య పెరుగుతుందని అంటుంటారు.

**శాకాహారులు ఎక్కువగా ఉన్న టాప్ - 5 దేశాలు...**

**భారతదేశం:**

అత్యధిక సంఖ్యలో శాకాహారం తినేవారు ఎక్కువగా ఉన్న దేశాల్లో అగ్రస్థానంలో ఉంది భారత్. ఇక్కడ ఉన్న జనాభాలో సుమారు 30శాతం మందికి పైగా ప్రజలు శాకాహారమే తింటారని చెబుతున్నారు. ఈ శాతంలో ప్రధాన వాటా హర్యానా, రాజస్థాన్ లలో నివసిస్తున్న ప్రజలని అంటుంటారు!

**ఇజ్రాయెల్:**

ఇజ్రాయెల్ జనాభాలో సుమారు 13 శాతం మంది ప్రజలు శాకాహారులే. మనిషి తన ఆకలిని తీర్చుకోవడానికి జంతువులను చంపడాన్ని సమర్థించలేమని ఇక్కడ నివసించే కొంతమంది ప్రజానికం బలంగా నమ్ముతారంట.

**తైవాన్:**

శాఖాహార ఆహారాన్ని భుజించే జనాభా ఎక్కువగా ఉన్న దేశాల్లో తైవాన్ మూడో స్థానంలో ఉంది. ఇక్కడున్న మొత్తం జనాభాలో 12 శాతం మంది ఇక్కడ శాకాహారాన్నే అనుసరిస్తున్నారు. ఇక్కడ వెజ్ రెస్టారెంట్స్ చాలానే ఉన్నాయి.

**ఇటలీ:**

ఇటలీ జనాభాలో సుమారు 10 శాతం మంది ప్రజలు వెజిటేరియన్స్. వాస్తవానికి ఇటలీ నాన్ వెజ్ వంటకాలకు ఎక్కువ ప్రసిద్ధి చెందినప్పటికీ.. ఇక్కడ శాకాహారుల సంఖ్య కూడా వేగంగా పెరుగుతోందని తాజా నివేదికలు చెబుతున్నాయి.

**ఆస్ట్రియా:**

ప్రపంచ వ్యాప్తంగా శాకాహార ఆహారాన్ని అనుసరించే వ్యక్తుల విషయంలో ఆస్ట్రియా ఐదో స్థానంలో ఉంది. ఇక్కడ సుమారు 9 శాతం మంది.



# పరగడపున పనీర్ తింటే.. బోలెడు లాభాలు



చీజ్ అని కూడా పిలువబడే పనీర్, వివిధ రకాల వంటకాలలో ఉపయోగించగల బహుముఖ ప్రయోజనాలు, రుచికరమైన పదార్థం. కానీ., ఉదయాన్నే పనీర్ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా..? మీ అల్పాహార దినచర్యలో పనీర్ చేర్చడం మీ మొత్తం శ్రేయస్సుకు ప్రయోజనకరంగా ఉండటానికి వివిధ కారణాలను ఒకసారి చూద్దాం.

**ప్రోటీన్ పుష్కలంగా:**

పనీర్ అధిక నాణ్యత ప్రోటీన్ యొక్క గొప్ప మూలం. ఇది మీ రోజును ప్రారంభించడానికి అనువైన ఆహారంగా మారుతుంది. కణజాలాలను నిర్మించడానికి, మరమ్మతు చేయడానికి, అలాగే ఆరోగ్యకరమైన ఎముకలు, కండరాలు, చర్మాన్ని నిర్వహించడానికి ప్రోటీన్ అవసరం.

**జీవక్రియను పెంచుతుంది:**

ఉదయాన్నే పనీర్ తినడం ద్వారా, మీరు మీ జీవక్రియను పెంచుకోవచ్చు. వేగవంతమైన జీవక్రియ బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇంకా రోజంతా మీకు మరింత శక్తిని అందిస్తుంది.

**మీకు కడుపు నిండుగా అనిపించేలా చేస్తుంది:**

పనీర్ అనేది మిమ్మల్ని ఎక్కువ కాలం సంతృప్తిగా, కడుపు నిండుగా ఉండేలా చేయడానికి సహాయపడే ఒక నింపే ఆహారం. ఇది రోజు చివరిలో అనారోగ్యకరమైన ఆహారాలను అతిగా తినడం, అల్పాహారం తీసుకోవడం నివారించవచ్చు.

**అవసరమైన పోషకాలను అందిస్తుంది:**

పనీర్ కాల్షియం, భాస్వరం, విటమిన్ ఎ, బి 12 వంటి విటమిన్లకు మంచి మూలం. బలమైన ఎముకలు, దంతాలు, మొత్తం రోగనిరోధక శక్తిని నిర్వహించడానికి ఈ పోషకాలు ముఖ్యమైనవి.

**రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది:**

ఉదయం పనీర్ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ లేదా ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి ముఖ్యమైనది. పనీర్ లోని ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు రక్తప్రవాహంలోకి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి.



## వొడాఫోన్ ఐడియాలో భారీగా పెరగనున్న కేంద్రం వాటా..!



**న్యూఢిల్లీ:** దేశానికి చెందిన ప్రముఖ టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియాలో వాటా పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. కంపెనీ బకాయిపడిన స్పెక్ట్రమ్ వేలం మొత్తాన్ని తన వాటాగా మార్చుకోనున్నది. స్పెక్ట్రమ్ వేలం బకాయిలకు బదులుగా వొడాఫోన్ ఐడియాలో వాటా తీసుకునేందుకు కేంద్రం అంగీకరించిందని.. రూ..36,950 కోట్ల విలువైన షేర్లను కొత్తగా కొనుగోలు చేయాలని నిర్ణయించుకుందని ఆదివారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ పేర్కొంది. అప్పుల్లో కూరుకుపోయిన వొడాఫోన్ ఐడియాలో 22.6 శాతం వాటాతో కేంద్రం అతిపెద్ద వాటాదారుగా ఉన్నది.

కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ సెప్టెంబర్ 2021 సంస్కరణ, టెలికాం రంగానికి సపోర్ట్ ప్యాకేజీకి అనుగుణంగా తాత్కాలిక నిషేధం ముగిసిన తర్వాత తిరిగి చెల్లించాల్సిన వాయిదా వేసిన బకాయిలతో సహా స్పెక్ట్రమ్ వేలం బకాయిలను భారత ప్రభుత్వానికి జారీ చేసే ఈక్విటీ షేర్లుగా మార్చాలని నిర్ణయించింది. ఈక్విటీ షేర్లుగా మార్చాల్సిన మొత్తం రూ.36,950 కోట్లు అని ఫైలింగ్‌లో పేర్కొంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో సహా సంబంధిత అధికారుల నుంచి అవసరమైన ఆర్డర్ జారీ చేసిన తర్వాత 30 రోజుల్లోపు రూ.10 ముఖ విలువ కలిగిన రూ.3,695 కోట్ల ఈక్విటీ షేర్లను రూ.10 ఇష్యూ ధరకు జారీ చేయాలని వోడాఫోన్ ఐడియా ఆదేశించినట్లు తెలిపింది. ఈక్విటీ షేర్లజారీ తర్వాత కంపెనీలో కేంద్ర ప్రభుత్వం వాటా ప్రస్తుతం ఉన్న 22.60 శాతం నుంచి 48.99శాతానికి పెరుగనున్నది. ప్రమోటర్లు కంపెనీపై కార్యాచరణ నియంత్రణను కొనసాగిస్తారని ఫైలింగ్‌లో పేర్కొంది.

## ఏప్రిల్‌లో సగం రోజులు బ్యాంకులు బందే..!




**న్యూఢిల్లీ:** ఏప్రిల్‌లో 15 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. ఈ మేరకు ఆర్బీఐ బ్యాంకుల సెలవులకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. ప్రతి నెలా బ్యాంకులకు సెలవులు ఉండే విషయం తెలిసిందే. ఏవైనా ఆర్థిక సంబంధిత పనుల కోసం వెళ్లేవారు ఏయే రోజుల్లో బ్యాంకులు పని చేస్తాయో, సెలవులుంటాయో తెలుసుకోవడం మంచిది. సాధారణ సెలవులతో పాటు పండుగ సెలవులు కలుపుకొని 15 రోజులు సెలవులు ఉండనున్నాయి. అయితే, బ్యాంకులు మూసి ఉన్నా మొబైల్, ఇంటర్‌నెట్ బ్యాంక్, యూపీఐ సర్వీసులు నిరంతరాయంగా పని చేయనున్నాయి. దాంతో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసుకునేందుకు వీలుంటుంది. నగదు విత్‌డ్రా కోసం ఏటీఎంలు అందుబాటులో ఉండనున్నాయి. పలు బ్యాంకులు క్యాష్ డిపాజిట్ కోసం మెషిన్స్ సైతం అందుబాటులో ఉండగా.. వీటితో అకౌంట్‌లో డబ్బులు చేసుకునే అవకాశం ఉంది. కొన్ని సేవల కోసం బ్యాంకులకు వెళ్లే అవసరం ఉంటుంది. అలాంటి సమాచారం సెలవుల గురించి సమాచారం ఉంటే.. ముందస్తుగానే పనులు చేసుకునే వీలుంటుంది.

**ఏప్రిల్‌లో బ్యాంకుల సెలవుల వివరాలు..**

ఏప్రిల్ 1న బ్యాంకుల్లో వార్షిక ఖాతాల సర్దుబాటు కారణంగా సెలవు.
ఏప్రిల్ 5న తెలంగాణలో బాబు జగ్జీవన్ రామ్ పుట్టినరోజు సందర్భంగా హాలీడే.
ఏప్రిల్ 6న ఆదివారం బ్యాంకులు బంద్.
ఏప్రిల్ 8న రెండో శనివారం సందర్భంగా హాలీడే.
ఏప్రిల్ 10న మహావీర్ జయంతి సందర్భంగా తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్‌తో పాటు పలు రాష్ట్రాల్లో సెలవులు.
ఏప్రిల్ 13న ఆదివారం సందర్భంగా బ్యాంకుల మూసివేత.
ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి, బిహు, తమిళ సంవత్సరం సందర్భంగా పలు రాష్ట్రాల్లో బ్యాంకులు మూత.
ఏప్రిల్ 15న బెంగాలీ న్యూ ఇయర్ సందర్భంగా అసోం, వెస్ట్ బెంగాల్ సహా పలు బ్యాంకులకు హాలీడే.
ఏప్రిల్ 18న గుడ్‌ఫ్రై డే సందర్భంగా పలు ప్రాంతాల్లో బ్యాంకుల మూసివేత.
ఏప్రిల్ 20న ఆదివారం సందర్భంగా బ్యాంకులు బంద్.
ఏప్రిల్ 21న గరియా పూజ సందర్భంగా త్రిపురలో బ్యాంకులకు సెలవు.
ఏప్రిల్ 26న శనివారం సందర్భంగా సెలవు.
ఏప్రిల్ 27న ఆదివారం సందర్భంగా సెలవు.
ఏప్రిల్ 29న భగవాన్ పరశురామ్ జయంతి సందర్భంగా హిమాచల్ ప్రదేశ్‌లో బ్యాంకుల మూసివేత.
ఏప్రిల్ 30న బసవ జయంతి, అక్షయ తృతీయ సందర్భంగా కర్ణాటకలో బ్యాంకులు బంద్.

## మరో ఏడాదిన్నరలో రూ.1,00,000 దాటనున్న తులం బంగారం ధర..!



**న్యూఢిల్లీ:** బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. దాంతో సామన్యులకు బంగారం కొనుగోలు అనేది తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర కాలంలో ఔన్స్ (28.3 గ్రాముల) బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని భోఫా గ్లోబల్ రిసెర్చ్ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. అంటే భారత కరెన్సీలో తులం (10 గ్రాముల) బంగారం ధర రూ.1 లక్ష దాటుతుందని భోఫా గ్లోబల్ రిసెర్చ్ స్పష్టం చేసింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 10 శాతం పెరిగినప్పుడు మాత్రమే బంగారం ధర ఆ స్థాయికి చేరుతుందని తెలిపింది.

2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడించింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టుబడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది.

అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది. స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకుల నేపథ్యంలో రిటైల్ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెట్టేందుకు ఎక్కువగా మొగ్గుచూపుతుండటం కూడా ధరలు పెరగడానికి కారణమని తెలిపింది.

# ఎట్టకేలకు బోణీ కొట్టిన మాజీ ఛాంపియన్

### అర్ధ శతకంతో విజృంభించిన రికెల్టన్..

**ముంబై:** మాజీ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ బోణీ కొట్టింది. ఐపీఎల్ 18వ సీజన్‌లో రెండు వరుస ఓటములకు గుడ్ బై చెబుతూ తొలి విజయం సాధించింది. సొంత మైదానమైన వాంఖడేలో గర్జించిన ముంబై కోల్‌కతా నైట్ రైడర్స్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. తొలుత అశ్వనీ కుమార్(4-24) సంచనల బౌలింగ్‌తో కోల్‌కతాను దెబ్బకొట్టగా.. స్వల్ప ఛేదనలో ముంబై ఇండియన్స్ ఆడుతూ పాడుతూ పూర్తి చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ(13) విఫలమైనా రియాన్ రికెల్టన్(62 : 41 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లు) అర్ధ శతకంతో విజృంభించాడు. విల్ జాక్స్ ఔటయ్యాక.. రికెల్టన్ జతగా సూర్యకుమార్ యాదవ్(27నాటౌట్) లాంఛనం ముగించాడు. దాంతో.. పాండ్యా సేన విక్టరీతో రెండు పాయింట్లు సాధించింది.

ఐపీఎల్ 18 సీజన్‌లో ముంబై ఇండియన్స్ విజయగర్జన చేసింది. వాంఖడేలో ఆల్‌రౌండ్ షోతో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్‌కు చెక్ పెట్టింది. 117 పరుగుల ఛేదనలో ఓపెనర్ రియాన్ రికెల్టన్(62 నాటౌట్) ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడడంతో మరో 7 ఓవర్లు ఉండగానే జయకేతనం ఎగురవేసింది.





**రోహిత్ మళ్లీ..**

కోల్‌కతాను తక్కువకే కట్టడి చేసిన ఆనందం ముంబైకి ఎంతో సేపు నిలవలేదు. అందుకు కారణం.. తొలి రెండు మ్యాచుల్లో విఫలమైన రోహిత్ శర్మ(13) వాంఖడేలోనూ నిరాశపరిచాడు. ఆండ్రూ రస్సెల్ వేసిన 6వ ఓవర్ రెండో బంతికి భారీ షాట్ ఆడగా.. హర్షిత్ రానా పరుగెడుతూ చక్కని క్యాచ్ అందుకున్నాడు. దాంతో, 46 వద్ద ముంబై తొలి వికెట్ పడింది. విల్ జాక్స్(11), ఓపెనర్ రియాన్ రికెల్టన్(62 నాటౌట్)లు జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్నారు. ఇద్దరూ బౌండరీలతో విరుచుకు పడ్డారు. ఈ క్రమంలోనే రియాన్ తొలి అర్ధ శతకం సాధించాడు. ఫిఫ్టీ తర్వాత మరింత దూకుడుగా ఆడిన అతడు.. లక్ష్యాన్ని కరిగించాడు.

రస్సెల్ బౌలింగ్‌లో విల్ జాక్స్(16) ఔటయ్యాక .. సూర్యకుమార్ యాదవ్(27 నాటౌట్) తన మర్క్ బ్యాటింగ్‌తో కోల్‌కతా బౌలర్లకు చుక్కలు చూపించాడు. రస్సెల్ వేసిన 13వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు బాదిన సూర్య.. ఐదో బంతిని స్టాండ్స్‌లోకి పంపాడు. దాంతో, 8 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది ముంబై.

**అశ్వనీ కుమార్ దెబ్బకొట్టాడు**

సొంత గడ్డపై ముంబై ఇండియన్స్ పంజా విసిరింది. పేసర్లు కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్లను హడలెత్తించారు. దాంతో, కోల్‌కతా ఈ ఎడిషన్‌లోనే అత్యల్ప స్కోర్‌కు ఆలౌటైంది. ఇన్నింగ్స్ ఆరంభం నుంచి వరుసగా వికెట్లు తీస్తూ కేకేఆర్‌పై ఒత్తిడి పెంచారు ముంబై బౌలర్లు. ట్రెంట్ బౌల్ట్ తన తొలి ఓవర్లోనే డేంజరస్ సునీల్ నరైన్(0)ను బౌల్డ్ చేసి బ్రేకిచ్చాడు. ఆ తర్వాత దీపక్ చాహర్ ఓవర్లో ఓపెనర్ క్వింటన్ డికాక్(1) వెనుదిరిగాడు. అక్కడితో కోల్‌కతా కష్టాలు పెరుగుతూ పోయాయి.

ఈ మ్యాచ్‌తో ఐపీఎల్ అరంగేట్రం చేసిన అశ్వనీ కుమార్(4-24) సంచలన బౌలింగ్ చేయడంతో కేకేఆర్ బ్యాటర్లు తడబడ్డారు. అజింక్యా రహానే(11) రింకూ సింగ్(17), ఇంప్యాక్ట్ ప్లేయర్ మనీశ్ పాండే(19), ఆండ్రూ రస్సెల్ వికెట్లు తీసి కోల్‌కతా పతనాన్ని శాసించాడు. ఆఖర్లో రమన్‌దీప్ సింగ్(22 12 బంతుల్లో1 ఫోర్, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడాడు. అయితే.. శాంట్నర్ వేసిన 17వ ఓర్ రెండో బంతికి రమన్‌దీప్ ఔట్ కావడంతో.. కేకేఆర్ 116 పరుగులకే కుప్పకూలింది.

## 11 ఏళ్లకు సొంత గూటికి..






### అశ్విన్ రికార్డు బ్రేక్ చేసిన ఆల్‌రౌండర్

**చెన్నై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ రికార్డు బ్రేక్ చేశాడు. సుదీర్ఘ విరామం తర్వాత తన సొంత రాష్ట్రానికి చెందిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఆడాడు. దాంతో, స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రికార్డును బద్ధలు కొట్టాడీ యంగ్‌స్టర్.

ఐపీఎల్‌లో 2014లో సూపర్ కింగ్స్ తరపున అరంగేట్రం చేసిన విజయ్.. 11 ఏళ్ల తర్వాత మళ్లీ సీఎస్కే గూటికి చేరాడు. ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బరిలోకి దిగాడీ తమిళ తంబీ. దాదాపు 4 వేల రోజుల తర్వాత అతడు తిరిగి చెన్నై జట్టుతో కలిశాడు. ఇంతకుముందు అశ్విన్ 3,974 రోజులకు మళ్లీ పసుపు జెర్సీ వేసుకున్నాడు.

ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన 2014లో విజయ్ శంకర్ ఖతర్నాక్ ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆరు హాఫ్ సెంచరీలు బాదిన అతడి అత్యధిక స్కోర్.. 63 నాటౌట్. రెండేళ్లకు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు మారిన విజయ్.. 2018లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు తరఫున ఆడాడు. ఇక.. 2019లో మళ్లీ సన్‌రైజర్స్ అతడిని కొనుగోలు చేసింది. అనంతరం 2022లో గుజరాత్ టైటన్స్ ఫ్రాంచైజీ రూ.1.4 కోట్లకు కొనడంతో.. రూ.1.2 కోట్లకు సొంతం చేసుకుంది.

## రోహిత్ మళ్లీ విఫలం..



**ముంబై:** స్వల్ప ఛేదనలో ముంబై ఇండియన్స్ బ్యాటర్లు దంచేస్తున్నారు. ఓపెనర్ రోహిత్ శర్మ(13) మరోసారి విఫలమైనా ఓపెనర్ రియాన్ రికెల్టన్(43 28 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లు) ధాటిగా ఆడుతున్నాడు. తొలి రెండు ఓవర్లు ఇబ్బందిపడ్డ రియాన్.. ఆ తర్వాత జోరు పెంచాడు. హర్షిత్ రానా బౌలింగ్‌లో లెగ్ సైడ్ భారీ సిక్సర్ బాదాడు. విల్ జాక్స్(11)తో కలిసి జట్టు విజయానికి బలమైన పునాది వేస్తున్నాడు. 8 ఓవర్లకు ముంబై స్కోర్..70-1.

ఐపీఎల్‌లో చెలరేగి ఆడే రోహిత్ శర్మ(13) మళ్లీ నిరాశపరిచాడు. ఫామ్ లేమిని కొనసాగిస్తూ పెవిలియన్ చేరాడు. తొలి రెండు ఓవర్లలో స్వింగ్ కావడంతో ఆచితూచి ఆడిన హిట్‌మ్యాన్.. పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. ఆండ్రూ రస్సెల్ వేసిన 6వ ఓవర్ రెండో బంతికి భారీ షాట్ ఆడగా.. హర్షిత్ రానా పరుగెడుతూ చక్కని క్యాచ్ అందుకున్నాడు. దాంతో, 46 వద్ద ముంబై తొలి వికెట్ పడింది. ప్రస్తుతం విల్ జాక్స్(11), ఓపెనర్ రియాన్ రికెల్టన్(43)లు జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్నారు.

## ఆస్ట్రేలియాకు గుడ్ న్యూస్.. డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడనున్న ఆ ఇద్దరు..!

**సిడ్నీ:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు మరో రెండు నెలల సమయమే ఉంది. రెండేళ్ల క్రితం విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా మరోమారు టెస్టు గదను ఒడిసిపట్టాలనే కసితో ఉంది. ఇప్పటికే ఈ మెగా టోర్నీ సన్నద్ధతలో ఉన్న మాజీ ఛాంపియన్‌కు గుడ్ న్యూస్. లార్డ్స్‌లో జరిగే ఫైనల్ పోరుకు ఇద్దరు కీలక ఆటగాళ్లు అందుబాటులో ఉండే అవకాశముంది. పేస్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్, స్టార్ స్పిన్నర్ నాథన్ లియాన్‌లు త్వరలోనే జట్టుతో కలుస్తారని సమాచారం.

వెన్నుపాముకు సర్జరీ చేయించుకున్న గ్రీన్ తాను వేగంగా కోలుకుంటున్నాడు. ఈమధ్యే అతడు ఆస్పత్రి బెడ్ మీద నవ్వుతూ దిగిన ఫొటోను, ఆ తర్వాత ఫిట్‌గా మారిన ఫొటోను అభిమానులతో పంచుకున్నాడు. 'నేను ఫిట్‌గానే ఉన్నా. త్వరలోనే ఇంగ్లండ్ కౌంటీ క్లబ్.. గ్లౌకోసెస్టర్‌షైర్ తరఫున మైదానంలో అడుగు పెట్టనున్నాను. ఒకవేళ వెస్టర్న్ ఆస్ట్రేలియా జట్టు షెఫీల్డ్ షీల్డ్ ఫైనల్ చేరితే.. ఆ మ్యాచ్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాను' అని వెల్లడించాడు గ్రీన్.





తొడకండరాల గాయం నుంచి కోలుకుంటున్న నాథన్ లియన్ సైతం త్వరలోనే ఫామ్ చాటుకోనున్నాడు. అతడు కూడా స్వదేశంలో జరుగుతున్న షెఫీల్డ్ షీల్డ్ టోర్నీలో ఆడే అవకాశం ఉందని టాక్. అదే జరిగితే.. వీళ్లిద్దరూ డబ్ల్యూటీసీ ఫైనల్ కల్లా జట్టుతో కలిసే అవకాశముంది.

ఇంగ్లండ్‌లోని లార్డ్స్ మైదానంలో డబ్ల్యూటీసీ మూడో సీజన్ ఫైనల్ నిర్వహించనున్నారు. షెడ్యూల్ ప్రకారం జూన్ 11వ తేదీ నుంచి 15 వరకు జరిగే టైటిల్ పోరులో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. రెండేళ్ల క్రితం టీమిండియాకు షాకిచ్చి టెస్టు గదను సొంతం చేసుకున్న కంగారు జట్టు.. రెండోసారి కూడా విజేతగా నిలవాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు ఒక్కటంటే ఒక్క ఐసీసీ ట్రోఫీ కూడా గెలవని సఫారీలు.. ఈ అవకాశాన్ని జారవిడవకూడదని భావిస్తున్నారు.

# నిరాశపర్చిన రష్మిక సికందర్

**టాకీస్:** స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా కెరీర్ అప్రతిహతంగా సాగిపోతోంది. వరుస విజయాలతో ముందుకు పోతున్న రశ్మిక కు ఆ మధ్య వచ్చిన 'గుడ్ బై', 'మిషన్ మజ్ను' వంటి సినిమాలు నిరాశకు గురి చేశాయి. అయితే.. 2023 చివరిలో వచ్చిన రణబీర్ కపూర్ 'యానిమల్'తో మళ్ళీ ఒక్కసారిగా రశ్మిక మందణ్ణ కెరీర్ ఊపందుకుంది. ఆ తర్వాత యేడాది 2024 డిసెంబర్ లో వచ్చిన 'పుష్ప -2' ఆ యేడాది అత్యధిక కలెక్షన్స్ వసూలు చేసిన మూవీగా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఇక ఈ యేడాది ఫిబ్రవరిలో వచ్చిన 'ఛావా' సినిమా జాతీయ స్థాయిలో రశ్మిక మందణ్ణకు ప్రేక్షకులు నీరాజనాలు పట్టేలా చేసింది. ఆ రకంగా రశ్మిక హ్యాట్రిక్ ను సాధించింది. బట్... ఈద్ కానుకగా ఆదివారం



విడుదలైన సల్మాన్ ఖాన్ మూవీ 'సికందర్' ఆమెను తీవ్ర నిరాశకు గురి చేసింది. తమిళ దర్శకుడు ఎ. ఆర్. మురుగదాస్ తెరకెక్కించిన ఈ సినిమా రెగ్యులర్ ఫిల్మ్ గోయర్స్ ను మాత్రమే కాదు సల్మాన్ ఖాన్ అభిమానులనూ మెప్పించలేకపోయింది. ఈద్ కానుకగా వచ్చిన సల్మాన్ ఖాన్ గత చిత్రాల స్థాయి ఓపెనింగ్ కూడా 'సికందర్' కు దక్కలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మొదటి నుండి ఎందుకో 'సికందర్'కు పెద్దంత బజ్ క్రియేట్ కాలేదు. దానికి తగ్గట్టుగానే సినిమా ఓపెనింగ్స్ కూడా ఆశించిన స్థాయిలో రాలేదు. ఈ మధ్య కాలంలో సల్మాన్ ఖాన్ మూవీకి ఇంత తక్కువ ఓపెనింగ్స్ రావడం ఇదే అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నారు. సల్లూభాయ్ గత చిత్రాలు "బజరంగీ భాయీ జాన్, కిక్, దబాంగ్, టైగర్ జిందా హై, సుల్తాన్, భరత్, ప్రేమ్ రతన్ ధన్ పాయో, ఏక్ థా టైగర్, టైగర్ -3" చిత్రాలకు ఇంతకంటే మంచి ఓపెనింగ్స్ వచ్చాయంటున్నారు. సల్మాన్ తోటి హీరోలు చాలామంది ఇప్పటికే రూ. 500 కోట్ల క్లబ్ లో చేరితే సల్మాన్ మాత్రం ఆ విషయంలో వెనకబడి పోయారంటున్నారు.



## తెలుగుదనం ఉట్టిపడుతున్న అనన్యనాగళ్ల

**టాకీస్:** అందాల ముద్దుగుమ్మ అనన్యనాగళ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది. ఈ మూవీ తర్వాత



ఈ బ్యూటీకి చాలా సినిమాల్లో అవకాశాలు రావడంతో వరసగా వెబ్ సిరీస్ లు, సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ సమయం దొరికినప్పుడల్లా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన ఫ్యాన్స్ తో చిట్ చాట్ చేస్తుంటుంది. అంతే కాకుండా వరస ఫొటో షూట్స్ చేస్తూ.. కుర్రకారును తన వైపుకు లాక్కుంటుంది. ఇక తాజాగా ఈ చిన్నది తన ఇన్ స్టాలో ట్రెడిషనల్ లుక్ లో ఉన్న ఫొటోలు షేర్ చేసింది. ఉగాది పండుగ సందర్భంగా లంగావోణీలో అందంగా తయారైంది ఈ తెలుగు పిల్ల. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్, అనన్యను చూస్తే తెలుగు అందం ఉట్టిపడుతుంది. పరికిణిలో ఎంత ముద్దుగుందో అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు.

## బ్లాక్ చీరలో మెరిసిపోతున్న కీర్తిసురేష్

టాకీస్: అందాల చిన్నది కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే, అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. నేను శైలజా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. తర్వాత నాని సరసన నేను లోకల్ మూవీలో నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమా తర్వాత కీర్తికి వరసగా ఆఫర్స్ రావడంతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ వరస సినిమాలు, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకొని స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. దసరా మూవీతో పాన్ ఇండి క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, మహానటితో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇక ఇటీవలే తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న ఈ నటి, ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తుంది. తాజాగా ఈ చిన్నది బ్లాక్ చీరలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇందులో కీర్తి తన ఘాటు, అందాలను చూపిస్తూ.. వయ్యారంగా, తన ఒంపు సొంపులతో యూత్ ను తెగ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## క్యూట్ ఫోటోలు షేర్ చేసిన పూజా హెగ్డె



టాకీస్: బ్యూటీ పూజా హెగ్దే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒక లైలా కోసం అంటూ టాలీవుడ్ సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు ముకుంద సినిమాలో ఛాన్స్ కొట్టేసి ఆ సినిమాలో గోపిక పాత్రలో నటించి, తన అందంతో టాలీవుడ్ లో తనకంటూ స్పెషల్ ఇమేజ్ ఏర్పరుచుకుంది. ఇక ముకుంద మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరగా ఆఫర్స్ రావడంతో స్టార్ హీరోల సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ నే షేక్ చేసింది ఈ చిన్నది. కానీ ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ డిజాస్టర్ అవ్వడంతో పూజా క్రేజ్ తగ్గింది తెలుగులో, దీంతో బాలీవుడ్ , కోలీవుడ్ చెక్కేసి అక్కడ వరస సినిమాలతో బీజీ అయ్యింది. కొన్ని రోజుల పాటు చాలా సైలెంట్ అయిపోయిన ఈ బ్యూటీ ఇప్పుడిప్పుడే ఆఫర్స్ అందుకుంటుంది. ఓవైపు సినిమాలు, మరోవైపు స్పెషల్ సాంగ్స్ అంటూ బిజీ అయిపోయింది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేసే ఈ చిన్నది తాజాగా, పొట్టి గౌన్ లో తన అందాలతో రెచ్చిపోయింది. షార్ట్ గౌన్ ధరించి, ముద్దులతో రెచ్చిపోయింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## ఫకీర్‌బాబా అవతారమెత్తిన జొన్నలగడ్డ

### హైప్ పెంచిన రంజాన్ లుక్



టాకీస్: డీజే టిల్లుతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ. ఈ క్రేజీ యాక్టర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టగా.. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ జాక్37 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రానికి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నాడు. చాలా రోజుల తర్వాత రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. సిద్ధు జొన్నలగడ్డ ఈ సారి ఫకీర్ బాబా అవతారమెత్తి.. తనదైన స్టైల్ గెటప్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. జాక్.. ఇది కేవలం ఒక పేరు కాదు.. ఇది ఒక వైబ్.. ఇంకా ఛేదించాల్సిన మిస్టరీ.. జాక్ టీం నుంచి అందరికీ ఈద్ ముబారక్ అంటూ షేర్ చేసిన లుక్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇప్పటికే షేర్ చేసిన జాక్ టైటిల్ లుక్ పోస్టర్‌లో సిద్ధు గన్స్ పట్టుకుని ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. సిద్ధు జొన్నల గడ్డ మరోవైపు నీరజ కోన డైరెక్షన్‌లో తెలుసు కదా సినిమాలో కూడా నటిస్తున్నాడని తెలిసిందే. దీంతోపాటు టిల్లు 3 కూడా లైన్‌లో పెట్టగా.. దీనికి సంబంధించి నయా అప్‌డేట్ రావాల్సి ఉంది.

## మోనాలిసా సినిమా డైరెక్టర్ అరెస్టు..?

**టాకీస్:** మహా కుంభమేళాలో పూసలు, రుద్రక్ష మాలలు అమ్మి సోషల్ మీడియాలో వైరల్ అయిన నిరుపేద అమ్మాయి మోనాలి సాకు సినిమా ఆఫర్ ఇచ్చిన దర్శకుడు సనోజ్ మిశ్రా అరెస్ట్ అయినట్లు తెలుస్తోంది. అత్యాచారం కేసులో ఢిల్లీ పోలీసులు అతడిని అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఇప్పటికే అతడి బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించిందని.. దీంతో పోలీసులు సనోజ్ మిశ్రాను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఝాన్సీకి చెందిన ఒక యువతిని సినిమాలో పాత్ర ఇప్పిస్తానని ప్రలోభపెట్టాడని దర్శకుడు సనోజ్ పై ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత సదరు అమ్మాయిని శారీరకంగా వేధించారని.. ఆమెను బెదిరింపులకు గురి చేస్తూ లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితురాలు చెప్పిన వివరాల ప్రకారం 2020లో టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సనోజ్ మిశ్రాను కలిశానని..సినిమాలో అవకాశం ఇస్తానని చెప్పి ఎక్కువగా ఫోన్స్ చేసేవాడని.. ఆపై దర్శకుడు 17 జూన్ 2021న తనకు కాల్ చేసి ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో ఉన్నట్లు చెప్పాడని.. తనను కలవడానికి రావాలని.. లేదంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడని బాధితురాలు పోలీసుల ఫిర్యాదులో పేర్కొంది. మరుసటి రోజు జూన్ 18, 2021న దర్శకుడు మళ్లీ ఫోన్ చేసి రైల్వే స్టేషన్‌కు రాకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారని.. చేసేది లేక రైల్వే స్టేషన్ కు వెళ్తే.. తనను రిసార్ట్‌కు తీసుకెళ్లాడని.. ఆ పై మత్తు మందు ఇచ్చి తనపై దాడికి పాల్పడ్డాడని.. ఆపై అసభ్యకరమైన ఫొటోస్, వీడియోస్ తీసి బెదిరించాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.



## దూరదర్శని నుంచి బ్యూటిఫుల్ సాంగ్

### 'నా నీడ వెళుతుందా' లిరికల్ వీడియో విడుదల



**టాకీస్:** సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శని'. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా ఈ చిత్రం రూపొందుతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి 'నా నీడ వెళుతుందా' అనే లిరికల్ వీడియోను సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ నటించిన విరూపాక్ష చిత్రంతో బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందుకుని, ప్రస్తుతం యువ సామ్రాట్ నాగచైతన్యతో ఓ ప్రతిష్టాత్మక చిత్రాన్ని తెరకెక్కిస్తున్న కార్తీక్ దండు విడుదల చేశారు. అనురాగ్ కులకర్ణి, సునీత ఆలపించిన ఈ బ్యూటిఫుల్‌సాంగ్‌కు నారాయణ ఆవుల సాహిత్యం అందించారు. ఆనంద్ గుర్రాన బాణీలు సమకూర్చారు. దర్శకుడు మాట్లాడుతూ "ఈ సినిమా అందరిని 90వ దశకంలోకి తీసుకెళ్లి మీ జ్ఞాపకాల్ని గుర్తుకు తెస్తుంది. అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకు వస్తాయి. తాజాగా విడుదలైన ఈ లిరికల్ వీడియో అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ప్రేమలోని గాఢతను వర్ణించే ఈ సాంగ్‌ను ప్రముఖ నేపథ్య గాయకులు అనురాగ్ కులకర్ణి, సునీత తమ గాత్రంతో ప్రాణం పోశారు. త్వరలోనే విడుదల తేదిని కూడా ప్రకటిస్తాం' అన్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.